క్లుప్తంగా

కొనుగోలు కేంద్రం ప్రారంభం



గూడూరు: మండల కేంద్రంలో గురువారం వసుంధర మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ మద్దతు ధరను అందిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవీందర్, సీసీ రమేష్ పాల్గొన్నారు.

కేసు నమోదు

గార్ల: సీఎం సభకు రమ్మంటే ఎందుకు రాలేదని, భార్య భర్తలపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న గురువారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోకల వెంకన్న, జ్యోతిలను ఇల్లందు సీఎం సభకు రమ్మంటే పని ఉందని మీటింగ్‌కు పోలేదు. ఇది దృష్టిలో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన దూడపొంగు నాగరాజు, వెంకన్నలతోపాటు మరికొందరు కలిసి సీఎం సభకు ఎందుకు రాలేదంటూ భార్యభర్తలు తోకల వెంకన్న జ్యోతిలపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో భార్యభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు తోకల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మండల కేంద్రానికి ఈటల

చిన్నగూడూరు: మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నర్సింహులపేట సమావేశం ముగించుకుని మండల కేంద్రానికి వచ్చారు. గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు బోయిని యాకన్న మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మండల నాయకులు ఈటెల రాజేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రవీంద్రరావు, ప్రభాకర్ రెడ్డి, వద్దిరాజు రామచంద్రారావు, డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

పూర్వీకులకు ఘన నివాళి



డోర్నకల్: సమాధుల పండుగను పురస్కరించుకుని గురువారం పలు శ్మశాన వాటికల్లో క్రైస్తవులు తమ పూర్వీకులకు ఘనంగా నివాళులర్పించారు. శ్మశాన వాటికల్లో సమాధులను పూలు, కొవ్వొత్తులతో అలంకరించారు. సమాధుల వద్ద పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



మహబూబాబాద్ రూరల్ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ రూరల్ సీఐ రమేష్, ఎస్సై రాంచరణ్ అన్నారు. ఎన్నికల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని శనిగపురం, ఆమనగల్లు, వీఎస్.లక్ష్మీపురం గ్రామాల్లో గురువారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎన్నికల విషయంలో ఎలాంటి భయందోళనకు గురికావలసిన ఇబ్బంది లేదని ఆయా గ్రామాల్లోని అన్ని వీధుల్లో బీఎస్ఎఫ్ సిబ్బంది, పోలీసులు తిరుగుతూ చైతన్యం కల్పించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



గార్ల: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా న్యూడెమోక్రసీ పార్టీ పోరాడుతుందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య తెలిపారు. గురువారం ఆయన గార్లలో ఎన్‌డీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం మండలంలోని సేరిపురం పంచాయతీలో పోడు రైతులకు పట్టాలు ఇచ్చింది కాని భూములను రైతులకు నేటికీ చూపించలేకపోతుందని ఎద్దేవా చేశారు. గార్ల సమీపంలోని పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రాంపురం, మద్దివంచ పంచాయతీల ప్రజలు దశాబ్దాల కాలంగా పాలకులకు మొర పెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు, వీరభద్రం, మనోహర్, మంగీలాల్, మాన్యా, సక్రు, సర్వయ్య, లక్ష్మణ్, మాధవరావు, భద్రాజీ, శ్రీను, చిన్న పాల్గొన్నారు.

మానవతా దృక్పథం కలిగి ఉండాలి

- బీఆర్ఎస్ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్

మరిపెడ: దివ్యాంగులపై మానవతా దృక్పథం కలిగి ఉండాలని డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన డోర్నకల్ నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, ఎంపీపీ అరుణరాంబాబు, మున్సిపల్ చైర్మన్‌లు సింధూర, వీరన్న పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్ మున్సిపల్ వార్డుల్లో గురువారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, కౌన్సిలర్లు హేమచంద్రశేఖర్, పోటు జనార్ధన్, పర్వీన్ సుల్తానా తదితరులు బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఉయ్యాలవాడలో సర్పంచ్ నున్నా జయలక్ష్మిజగన్, ఎంపీటీసీ సభ్యులు నున్నా మల్లికార్జున్ ప్రచారం చేశారు.



మరిపెడలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

కురవి: డీఎస్ రెడ్యానాయక్ గెలుపు ఖాయమని ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ గెలుపుకోసం పూజలు చేశారు. ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఉప సర్పంచ్ సంగెం భరత్, నూతక్కి నర్సింహరావు, మల్లికార్జున్, ఇరుగు వెంకన్న, రవి, మల్సూర్, విజయ్, శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

రెడ్యానాయక్ గెలుపు ఆపలేరు

మరిపెడ రూరల్: డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు ఆపలేరని మరిపెడ పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి అన్నారు. మరిపెడ మండలం తాళ్ల ఊకల్‌లో గురువారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బొలగాని శ్రీను, నందారపు నగేష్ పాల్గొన్నారు.



వీరారంలో పూజలు చేస్తున్న నాయకులు

కట్టమైసమ్మను దర్శించుకున్న నాయకులు

డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మరోసారి అత్యధిక మెజార్టీతో గెలువాలని వీరారం బీఆర్ఎస్ నాయకులు గ్రామ శివారు కట్టమైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. గ్రామదేవత వద్ద బీఆర్ఎస్ మేనిఫెస్టో పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ పద్మహరినాయక్, ఎంపీటీసీ జిక్కినారాయణ, మునేష్, ఉపసర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

దంతాలపల్లి: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆమె కార్యకర్తలతో మాట్లాడారు.

మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి



ప్రచారంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్



ఎమ్మెల్యే ప్రచారాన్ని అడ్డుకున్న నాయకులు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్/మహబూబాబాద్ అర్బన్: తనను మళ్లీగెలిస్తే మానుకోట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి, జమాండ్లపల్లి, అనంతారం, గాంధీపురం, బేతోల్, రజాలీపేటలో గురువారం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలతో మానుకోట మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

గూడూరు: సీఎం కేసీఆర్ అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని దామరవంచలో గురువారం 50 కుటుంబాలు శంకర్‌నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భరత్‌కుమార్‌రెడ్డి, ఖాసీం, వెంకటక్రిష్ణారెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహలక్ష్మీ అన్నారు. గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాటోత్ హరీష్‌నాయక్, దికొండ వెంకన్న, రామ్మూర్తి, సావిత్రమ్మ, చంద్రయ్య, రజిత, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయసాధనకు పోరాడాలి

కేసముద్రం: విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని కల్వల గ్రామంలోని ఎడునూరి వెంకన్న స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి, మాట్లాడారు. విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేక మంది అమరులయ్యారని, అందుకే ఈనెల 1 నుంచి 9 వరకు సంస్మరణసభలను నిర్వహిస్తారన్నారు. హనుమంతు, పిన్నోజు చంద్రమౌళి, హలావత్ లింగన్న, బాబన్న, పాపయ్య, దేవేందర్, సరస్వతి పాల్గొన్నారు.

నెల్లికుదురు: నిరుపేద ప్రజల ఆశయాల కోసం అమరుల ఆశయ సాధనలో మనమంతా నడుద్దామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఈ నెల 1 నుంచి 9వరకు నిర్వహించే అమరులకు శ్రద్ధాంజలి కార్యక్రమాల్లో భాగంగా రావిరాల, ఆలేరు గ్రామాల్లో కామ్రేడ్ సురేషన్న, గణపతి స్థూపాల వద్ద జెండాలను ఎగురవేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు, అనిల్, రంగయ్య, వెంకన్న, యాకయ్య పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. కంబాలపల్లి, బోడగుట్ట తండా, రంగసాయిపేటలో కామ్రేడ్ సురేషన్న, కామ్రేడ్ కేవుల స్థూపాల వద్ద వెంకన్న, బాబాన్నలు జెండాలు ఆవిష్కరించారు.

పోడుపై సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ

బయ్యారం: అనేక సంవత్సరాలుగా భయం.. భయంగా సాగుచేసుకుంటున్న పోడుభూములకు పట్టాలు ఇచ్చి భరోసాను నింపింది సీఎం కేసీఆర్ అని ఇల్లందు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె మండలంలోని ఇసుకమేధి, మిర్యాలపెంట, వెంకటాపురం, నారాయణపురం, కంబాలపల్లి, కోయగూడెం పంచాయతీల్లో పర్యటించారు. గతంలో వ్యవసాయ సీజన్ వచ్చిందంటేనే పోడుభూములు సాగు చేసుకునేవారు అటవీశాఖాధికారులు ఏమి అంటారోననే భయంతో భూమిని సాగు చేసుకోవాల్సి వచ్చేదన్నారు. పోడుభూమిని సాగు చేసుకున్న వారిపై గత ప్రభుత్వాలు కేసులు పెడితే కేసీఆర్ ప్రభుత్వం ఆ కేసులను రద్దు చేసి పంటసాగుకు అవసరమైన రైతుబంధు సొమ్మును అందజేస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. ప్రచారంలో భాగంగా ఇసుకమేధికి వచ్చిన హరిప్రియను తమకు ప్రభుత్వ పథకాలు అందటం లేదని ప్రశ్నించారు. ఈసందర్భంగా వెంకటాపురం ఉపసర్పంచ్ నరేష్‌తోపాటు ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన సుగుణ తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, వైస్ ఎంపీపీ గణేష్, సత్యనారాయణ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న హరిప్రియ తదితరులు

ఎంపీటీసీతోపాటు వార్డు సభ్యుల రాజీనామా

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్నముప్పారంలో బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తాకింది. ఉద్యమకారుడు గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కదిర జగన్, వార్డు సభ్యులు గుండ సతీష్, కారుపోతుల సతీష్, దర్శనం నారాయణ, బీఆర్ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లబోయిన శ్రీనివాస్, నర్ర నరేష్, విజయ్, సంతోష్‌తో పాటు మరో 30 మంది గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్, జిల్లా కార్యదర్శి కాలేరు శివాజీ తెలిపారు.



కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ, వార్డు సభ్యులు

కార్మికుల డిమాండ్లను మేనిఫెస్టోల్లో పెట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

పెద్దవంగర: అన్ని రాజకీయ పార్టీలు కార్మికుల డిమాండ్లను ఎన్నికల్లో మేనిఫెస్టోల్లో పెట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేసే పార్టీలు ఉద్యోగ, కార్మికుల డిమాండ్లకు సంబంధించిన పరిష్కారాలను తమ మేనిఫెస్టోలల్లో చేర్చకపోవడం శోచనీయమన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలను గద్దెదించాలని కోరారు. దుండి వీరన్న, బొల్లం అశోక్, యాకుబ్, జమ్ముల శ్రీనివాస్, రాపోలు వీరన్న, కసరబోయిన కుమారస్వామి, తిమ్మిడి రవి, గుంటుక కుమార్, రాములు, ఝాన్సీ, మంజుల, రేణుక, సరళ పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిక

నెహ్రూసెంటర్: భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న మార్బుల్స్, టైల్స్, స్టోన్ వర్కర్స్ 25 మంది కార్మికులు జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి సమక్షంలో గురువారం ఏఐటీయూసీ చేరారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రేషపల్లి నవీన్, మహమూద్, శంకర్, ఎండి.షకీల్, అవినాస్, విజయ్, మేక వీరన్న, మీరా శంకర్, రమేష్, షారుఖ్, ఇమామ్ పాల్గొన్నారు.

సమస్యల ఊసెత్తని మేనిఫెస్టోలు

కేసముద్రం: పాలక పార్టీలు ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో కార్మిక సమస్యలపై ఊసెత్తలేదని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో ఆసంఘం అనుబంధ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగస్వామి, మౌలాన, చంద్రయ్య, రమేష్, వెంకన్న, ఉప్పలయ్య, హుస్సేన్, రవి, యాకయ్య పాల్గొన్నారు.

బీఎస్పీతోనే పేదలకు సమన్యాయం

బీఎస్పీ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి శేఖర్ నాయక్

నెల్లికుదురు: బీఎస్పీ అధికారంలోకి వస్తేనే నిరుపేద ప్రజలకు సమన్యాయం జరుగుతుందని బీఎస్పీ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోతు శేఖర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని జామతండాలో బీఎస్పీ ప్రచారరథాన్ని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని తారాసింగ్ బావితండా, జామతండా, ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దార ప్రసాదరావు, ఇస్సంపల్లి ఉపేందర్, బుచ్చిరాములు, లక్ష్మణ్, చాణక్య, నాగరాజు, హేమంత్, అనిల్ పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

మరిపెడ రూరల్: బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీఎస్పీ ముందుకెళ్తుందని బీఎస్పీ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోతు పార్వతిరమేష్ నాయక్ అన్నారు. మరిపెడ మండలం స్టేజితండా గ్రామ పంచాయతీ పరిధిలోని జోగ్యతండాలో ఇటీవల మృతి చెందిన గుగులోతు హుస్సేని కుటుంబాన్ని ఆమె గురువారం పరామర్శించారు. ఐనాల పరశురాములు, జినక కృష్ణమూర్తి, భారతి, నాగు, మంగిలాల్, చిన్న పాల్గొన్నారు.



బీఎస్పీ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న శివరాజ్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- మహబూబాబాద్ అభ్యర్థి భూక్యా మురలీనాయక్

మహబూబాబాద్ రూరల్: ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని ఆపార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. బోడగుట్ట తండా గ్రామ సర్పంచ్ అజ్మీరా సత్తెమ్మ, కిషన్ నాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అజ్మీరా సురేష్ నాయక్, వార్డు సభ్యులు భూక్య వీరన్న, వాంకుడోత్ లింగ్యా, కొంపెల్లి కోమలత, సైదులు, అజ్మీర వెంకన్న, రాకేశ్, మోహన్, మదార్, మంగ్యా, విజయ్, వినోద్, మల్లేష్, యాలాద్రి, జక్కుల వెంకన్న, పులిగిళ్ళ శివ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కంబాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్ సమక్షంలో బీఆర్ఎస్ నుంచి బోడగుట్ట తండా జీపీ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీలో చేరింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుందర్ నాయక్, ఉమా, రాజు, రవీంద్రాచారి, స్వర్ణలత, బెల్లంకొండ శ్రీనివాస్, ఉపేందర్ పాల్గొన్నారు. మహబూబాబాద్ పట్టణ 17, 18 వార్డుల నుంచి బీఆర్ఎస్ నుంచి మాజీ వార్డు సభ్యులు ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో 300 మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.



మాట్లాడుతున్న డాక్టర్ మురళీనాయక్

మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీనివాస్ కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయోధ్య గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

గ్యారంటీలపై ప్రచారం

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై మహబూబాబాద్ మండలం వీఎస్.లక్ష్మీపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ గెలుపు కోసం ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మీసాల వెంకన్న, పుణ్యపుర్తి ఐలయ్య, బుచ్చయ్య, తదితరులు

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

గూడూరు: ఆరు గ్యారంటీ పథకాలతోనే తెలంగాణ ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకన్నయాదవ్ అన్నారు.



గూడూరు: మచ్చర్ల, మట్టివాడ గ్రామాల్లో ..

మండలంలోని మచ్చర్ల, మట్టివాడ, బొద్దుగొండ, కొల్లాపురం, గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లికొండ మధుగౌడ్, వీరస్వామి, నరేష్‌రెడ్డి, కొమ్మాలు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకుడు కోరం సురేందర్ అన్నారు. మండలంలోని ఇర్సులాపురంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమేష్, రాకేష్, నాగేశ్వరరావు, నిరంజన్, శేఖర్, సత్యనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

తొర్రూరు రూరల్: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఏఐసీసీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ శారద కోరారు. బుధవారం మండలంలోని అరిపిరాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనుమాండ్ల యశస్వినిరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. సుంచు సంతోష్, ఉష, హరిత, స్వర్ణ పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

డోర్నకల్: మండలంలోని చిలుకోడు గ్రామంలో గురువారం ఓ మహిళ వద్ద ఐదు లీటర్ల గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు. డోర్నకల్ ఎస్సై ఝాన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకోడుకు చెందిన గుండా రామక్క గుడుంబా తయారు చేసి విక్రయిస్తుండగా ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిగా మంగీలాల్ నాయక్



గార్ల: ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న వాంకుడోత్ మంగీలాల్ నాయక్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇల్లందు ఎమ్మెల్యే స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గురువారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గార్ల మండలం చిన్నకిష్టాపురానికి చెందిన తాను 10 ఏళ్లుగా ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక ప్రభుత్వాల ఎమ్మెల్యే అభ్యర్థులను అడుగడుగునా నిలదీయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేస్తే సమావేశంలో దేవేందర్ హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీలు మేనిఫెస్టోలో చేయాలని, రాష్ట్రంలో ప్రస్తుతం పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో అరవింద్, అశోక్, జైపాల్, గణేష్, భరత్, రాంబాబు, రామారావు పాల్గొన్నారు.

నియామకం

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులుగా భూక్య ప్రవీణ్ నాయక్, ఉమ్మగొని అయిలయ్యను నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్యా మురళీనాయక్ గురువారం తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

పరామర్శ

మరిపెడ: మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బాషిపంగు వెంకన్న(23) అనారోగ్యంతో, మరిపెడకు చెందిన మూడు సీతమ్మ మృతిచెందడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, సింధూర, రవికుమార్, సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలి

తొర్రూరు: ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని ప్రజాపంథా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. అమరవీరుల సంస్మరణ సభలను పురస్కరించుకుని ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, చింతా నవీన్, ఇరుగు అనిల్, పల్లెల పాపారావు, గద్దల వెంకటయ్య పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

దంతాలపల్లి: మండలంలో ఓ వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దంతాలపల్లి మండలం తూర్పుతండా గ్రామానికి రాజేందర్‌కు నెల్లికుదురు మండలం రామోజీతండాకు చెందిన భూక్యా బిచ్చ, మగ్గీ దంపతుల కుమార్తె సారమ్మను ఇచ్చి 10 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. సారమ్మ, రాజేందర్ దంపతులకు సాత్విక, రోహిత్ సంతానం. గురువారం తెల్లవారుజామున కుమారుడు రోహిత్ కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లిన రాజేందర్ తిరిగి వచ్చి చూసేలోగా భార్య సారమ్మ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్‌బాబు, తొర్రూర్ టౌన్ సీఐ సత్యనారాయణ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా.. భర్త రాజేందర్ తనకు భార్య సారమ్మను కొట్టి చంపాడని ఆమె తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలి తండ్రి బిచ్చా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కేసముద్రం: మండలంలోని పెనుగొండ హైస్కూల్‌లో 32 మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన స్కూల్ బ్యాగ్‌లను గురువారం మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్, హెచ్‌ఎం యాదగిరి పాల్గొన్నారు.

పుస్తకాలు..

కేసముద్రం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ బుక్స్, స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్, తెలుగు సేవా సమితి ఆఫ్ నెబ్రాస్క ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, క్రిష్టయ్య, వెంకట్‌రెడ్డి, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయకులను నిలదీయాలి

గంగారం: ఆదివాసీల హక్కులు, చట్టాల అమలు గురించి ఊసెత్తని రాజకీయ నాయకులను నిలదీయాలని ఏజేఏసీ స్టేట్ చైర్మన్ దాట్ల నాగేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలు అందరించిపోతున్నా స్పందించని పాలకులు నేడు రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఆదివాసీ సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. మన హక్కులు, చట్టాలు, చదువు, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ పదవులను వలసవాదులకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌ను గద్దె దించాలి

- కర్ణాటక ఎమ్మెల్సీ గోపీనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న గోపీనాథ్‌రెడ్డి

తొర్రూరు: ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కర్ణాటక ఎమ్మెల్సీ హెచ్ఎస్ గోపీనాథ్ రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని, అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పూసాల శ్రీమాన్, మురళీధర్‌గౌడ్, కుమారస్వామిగౌడ్, రంగు రాములు, పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, కుమార్, కొలుపుల శంకర్, కోటేశ్వర్, రాజశేఖర్, రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ పాల్గొన్నారు.